# అన్నివర్గాల పండుగలకు ప్రాధాన్యం



రామకృష్ణాపూర్ : బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ బాల్క సుమన్



లక్షెట్టిపేట : బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

- ప్రభుత్వ విప్ బాల్క సుమన్
- బతుకమ్మ చీరెల పంపిణీ

రామకృష్ణాపూర్, అక్టోబర్ 6: తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల పండుగలకు ప్రాధాన్యత ఇస్తున్నదని ప్రభుత్వ విప్, చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో మహిళలకు బతుకమ్మ చీరెలను శుక్రవారం పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకతీతంగా సీఎం కేసీఆర్ కానుకలు అందిస్తున్నారన్నారు. అనంతరం యువకులకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మందమర్రి తహసీల్దార్ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ జీ వెంకటనారాయణ, మున్సిపల్ పాలక మండలి సభ్యులు విద్యాసాగర్‌రెడ్డి, జాడి శ్రీనివాస్, పొలం సత్యం, పారిపెల్లి తిరుపతి, జిలకర మహేశ్, అనిల్‌రావు, పార్వతీవిజయ, అలుగుల శ్రీలత, పట్టణ ఇన్‌చార్జి గాండ్ల సమ్మయ్య, నాయకులు అలుగుల సత్తయ్య, కొక్కుల సతీశ్, రేషన్ డీలర్లు, మహిళలు పాల్గొన్నారు.

### లక్షెట్టిపేటలో ఎమ్మెల్యే దివాకర్‌రావు ..

లక్షెట్టిపేట, అక్టోబర్ 6:మున్సిపల్ కార్యాలయంలో మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు స్థానిక నాయకులతో కలిసి బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీరెల పంపిణీతో వేలాది చేనేత కుటుంబాలకు ఉపాధి కూడా దొరికిందన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ తిప్పని లింగయ్య, మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంత య్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



వాంకిడి: గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు

# గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

- జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు

వాంకిడి, అక్టోబర్ 6 : గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి , ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. మండలకేంద్రంలో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ30 లక్షల నిధులతో కార్యాలయం పనులు పూర్తి చేశామన్నారు. ఎంపీపీ ముండే విమలాబాయి, జడ్పీటీసీ అజయ్ కుమార్, పీఏఎంసీ చైర్మన్ పెంటు, సర్పంచ్ బండే తుకారాం, ఉప సర్పంచ్ పవన్ సాయి, ఖమానా ఎంపీటీసీ ప్రవీన్ కుమా ర్, బంబార సర్పంచ్ సయ్యాద్ ఆయూబ్, తహసీల్దార్ రహీమొద్దీన్, డీఎల్పీవో అహ్మద్ ఉమర్ హుస్సేన్, ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీవో శివ్ కుమార్, గ్రామ కార్యదర్శి శివ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు ముండే దీపక్, బోట్‌పల్లి జై రాం, వ్యాపారులు గాదే ప్రవీణ్, గాదె అవినాశ్, గాదె శివ్ కుమార్, రామగిరి శ్రావణ్‌కుమార్ ఉన్నారు.

# 28న భీం వర్ధంతిని వైభవంగా నిర్వహించాలి

- కలెక్టర్ బోర్కడే హేమంత్, ఐటీడీఏ పీవో చాహత్‌బాజ్‌పాయి



కుమ్రం భీం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కెరమెరి, అక్టోబర్ 6: ఆదివాసుల ఆరాధ్య దైవం కుమ్రం భీం 83వ వర్ధంతిని వైభవంగా జరుపుకోవాలని, అందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ బోర్కడే హేమంత్, ఉట్నూర్ ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. మండలంలోని జోడేఘాట్ కుమ్రం భీం స్మారక మ్యూజి యం హాల్‌లో ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి శుక్రవారం సాయంత్రం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 28న నిర్వహించనున్న వర్ధంతిలోపు ఎన్నికల కోడ్ వస్తే దర్బార్ రద్దు చేసి, ఆదివాసుల సంప్రదాయబద్ధం గా పూజలు నిర్వహించి నివాళులర్పించాలన్నా రు. అనంతరం కళాకారులతో నాటికలు, నృత్యా లు వంటి సంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. జోడేఘాట్‌లో శాశ్వత సభవేదిక నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని, వేడుకకు వచ్చే ప్రజలకు భోజనం, తాగునీరు అందించాలని అధికారులను ఆదేశించారు. తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, నిరంతరం పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. హట్టి నుంచి జోడేఘాట్ వరకు బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఐటీడీఏ ద్వారా గిరిజనులకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై శాఖల వారీగా స్టాళ్లను ఏర్పాటు చేయాలని, గిరిజనులు తమ సమస్యలపై ఇచ్చే దరఖాస్తులను నమోదు చేసుకునేందుకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. దర్బార్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, ట్రాఫిక్ ఇబ్బందుల్లేకుండా బందోబస్తు చేపట్టాలని పోలీసులను ఆదేశించారు. వర్ధంతికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో గిరిజనులు వచ్చే అవకాశం ఉందని ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎమ్మె ల్యే ఆత్రం సక్కు మాట్లాడుతూ, భీం స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన గిరిజనులకు పోడు ప ట్టాలను పంపిణీ చేసి రైతుబంధు కూడా అందించామని చెప్పారు. ఆదివాసులకు నివాస గృహా లు, తాగునీటి పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, ఏఎస్పీ అచ్చేశ్వర్ రావు, ఈఈ రాథోడ్ భీంరావ్, అదనపు వైద్యారోగ్య శాఖ అధికారి బాలు, విద్యుత్ శాఖ ఎస్ఈ వాసుదేవ్, ఏడీఈ శ్రీనివాస్, ఏఈ ఎం. శ్రీనివాస్, వాటర్ గ్రిడ్ డీఈ రాకేశ్, ఏఈలు విశ్వేశ్వర్, సంతోష్, ఎంఏవో గోపీకాంత్, ఎంపీపీ పెందోర్ మోతీరాం, వైస్ ఎంపీపీ అబూల్ కలాం, ఎంపీడీవో మహేందర్, ఆదివాసీ నాయకులు సిడాం అర్జు, ఆత్రం లక్ష్మన్‌రావ్‌తో పాటు ఆయా శాఖల అధికారులు, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు కృషి

- బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య
- అభివృద్ధి పనులు ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న బెల్లం పల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి, అక్టోబర్ 6 : మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 9, 24, 25 వార్డుల్లో సీసీ రోడ్ల పనులకు గురువారం రాత్రి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మూడు వార్డుల్లో రూ. 40 లక్షల చొప్పున నిధులు విడుదలయ్యాయని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, కౌన్సిలర్లు భూక్యా రామునాయక్, దామెర శ్రీనివాస్, తుంగపిండి సుజాత, గోసిక రమేశ్, షేక్ అఫ్సర్, నాయకులు నెలకంటి శ్రీనాథ్ బాబు, తుంగపిండి గంగాధర్, నెల్లి రమేశ్, సత్యనారాయణ, మధు, రవి తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతల స్వీకరణ

నస్పూర్, అక్టోబర్ 6 : జిల్లా గిరిజనాభివృద్ధి శాఖ అధికారిగా మడావి గంగారాం శుక్రవారం పూర్తి బాధ్యతలు స్వీకరించారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్‌లో కలెక్టర్ బదావత్ సంతోష్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమం, అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోతీలాల్, అధికారులు పాల్గొన్నారు



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న జిల్లా గిరిజనాభివృద్ధి శాఖ అధికారి మడావి గంగారాం

# వన్యప్రాణుల సంరక్షణకు పాటుపడాలి



జన్నారం : కవ్వాల్ అడవుల్లో ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పిస్తున్న ఎఫ్‌డీవో మాధవరావు

జన్నారం, అక్టోబర్ 6 : వన్యప్రాణుల సంరక్షణకు పాటుపడాలని ఎఫ్‌డీవో సిరిపురం మాధవరావు అన్నారు. వన్యప్రాణుల వారోత్సవం ముగింపు సందర్భంగా మండలానికి చెందిన ప్రజాప్రతినిధులను సఫారీ వాహనాల్లో శుక్రవారం కవ్వాల్ అడవుల్లోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా అడవుల్లో అభివృద్ధి పనులు, వన్యప్రాణుల ఆవాసాలను వారికి చూపించారు. బైసన్ కుంట వద్దకు వెళ్లి అక్కడ ఫొటో ప్రదర్శన నిర్వహించారు. వనాల పెంపుతో పర్యావరణ సమతుల్యత ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో రేంజ్ ఆఫీసర్ హఫీసొద్దీన్, జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, ఎంపీపీ మాదాడి సరోజన, వైస్ ఎంపీపీ మాదాడి సరోజన, కోఅప్షన్ సభ్యుడు మున్వర్ అలీఖాన్, జాడి గంగాధర్, గుర్రం గోపాల్‌రెడ్డి, కొంతం శంకరయ్య, ఎఫ్‌సీఆర్ఐ కళాశాల విద్యార్థులు, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

### జీవ వైవిధ్యంలో పక్షుల పాత్రపై అవగాహన

బెజ్జూర్, అక్టోబర్ 5 : జాతీయ వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా ఎఫ్ఆర్వో దయాకర్ ఆధ్వర్యంలో అటవీ శాఖ సిబ్బంది శుక్రవారం బర్డ్ వాచ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులతో పాటు మండల కేంద్రంలోని కేజీబీవీ గొల్లబాయి చెరువు వద్ద వివిధ రకాల పక్షుల సందర్శనకు తీసుకెళ్లారు. విద్యార్థులకు బైనాక్యులర్స్ అందజేసి పక్షులను ఎలా చూడాలో విద్యార్థులకు సిబ్బంది వివరించారు. అదే విధంగా పక్షులు వలన పర్యావరణ పరిరక్షణ, మానవ మనుగడకు సంబంధించిన విషయాలను తెలియజేశారు. మరో కొద్ది రోజుల్లో వివిధ దేశాలు, ఖండాల నుంచి ప్రత్యేక పక్షులు మన దేశానికి వలస వస్తాయని వివరించారు. విద్యార్థులు ఆయా విషయాలను తెలుసుకొని నోట్ చేసుకున్నారు. కార్యక్రమంలో బీట్ అధికారులు అనిత, సంఘదీప్, వెంకటేశ్, ముత్యం, మురళీ యానిమల్ ట్రాకర్స్ సిబ్బంది మహేశ్, బక్కయ్య, కేజీబీవీ ఉపాధ్యాయులు మౌనిక, కవిత, ఫారెస్ట్ కళాశాల, కేజీబీవీ విద్యార్థులు పాల్గొన్నారు.